సాక్షి బిజినెస్
బుధవారం 3-11-2010

స్టాక్ మార్కెట్లు

| సెన్సెక్స్ | నిఫ్టీ |
| --- | --- |
| 9.94 ▼ | 1.45 ▲ |
| 20,345.69 | 6,119.00 |


# ఎల్‌జీఎస్ గ్లోబల్‌కు అమెరికా కాంట్రాక్టు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఐటీ సేవలందించే రాష్ట్ర కంపెనీ ఎల్‌జీఎస్ గ్లోబల్ (గతంలో ల్యాంకో గ్లోబల్ సిస్టమ్స్).. అమెరికా నార్త్ కరోలినాలోని మౌంటెన్ ఏరియాలో హోమ్‌కేర్ సొల్యూషన్స్‌ను అందించే కాంట్రాక్టును పొందింది. 2008లో ప్రిమా హెల్త్‌కేర్ అనే ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించిన తర్వాత ఈ రంగంలో అమెరికా సహా గల్ఫ్ ప్రాంతంలో అనేక కాంట్రాక్టులను సాధించినట్లు కంపెనీ పేర్కొంది. అయితే, ప్రస్తుత కాంట్రాక్టు విలువ ఎంతన్నదీ ఎల్‌జీఎస్ వెల్లడించలేదు.